## వీర తెలంగాణ విప్లవ

# నిప్పు కణిక చాకలి ఐలమ్మ

## సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

**శామ్, సెప్టెంబర్10(కెరటం ప్రతినిధి)**

వీర తెలంగాణ సాయుధ పోరాట నిప్పు కణిక చిట్యాల ఐలమ్మ అని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమం జరిగింది ముందుగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి అన్నవరపు కనకయ్య నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విస్నూర్ దేశ్ ముఖ్ రజాకార్ల అరచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ అని అన్నారు. తమను దొర అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీ మీద తమ భర్తలను ఉసిగొల్పి దగ్గ రుండి అఘాయిత్యం చేయించే రాక్ష నిజాం పాలనలో ఈ భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్లడానికి దొరెవ్వడు నా ప్రాణం పోయాకే ఈ పంట భూమి మీరు దక్కించు కోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మలుచుకొని దొరల గుండెల్లో బడ బాఢ్ని లా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని ఆయన కొనియాడారు.మల్లంపల్లి భూస్వామి కొండలరావు కు పాలకుర్తిలో 40 ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుంది అందులో నాలుగు ఎకరాలు సాగు చేశారు. పాలకుర్తి పట్వారి వీరమనేని శేషగిరిరావుకు ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడిన సందర్భంలో జీడి సోమ నరసయ్య నాయకత్వంలో ఆంధ్ర మహాసభ ఏర్పడింది ఐలమ్మ ఆ సంఘంలో సభ్యురాలుగా చేరిందని ఆ తర్వాత పాలకుర్తి పట్వారి శేషగిరిరావు ఐలమ్మను కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి చేయడంతో పని చేయ డానికి నిరాకరించి ఎదురు తిరిగిన దిశాలి ఐలమ్మ అని అన్నారు.పాలకుర్తి పట్వారి ఐలమ్మ కుటుంబం కమ్యూనిస్టుల్లో చేరిందని విసునూర్ దేశ్ ముఖ్ రాపాక రా%శీ% చంద్ర రెడ్డికి ఫిర్యాదు



చేశాడు కేసులో అగ్ర నాయకులతో పాటు ఐలమ్మ కుటుంబాన్ని ఇరికించినప్పటికీ కోర్టులో తీర్పు దేశ్ ముఖ్ కు వ్యతిరేకంగా వచ్చిందని ఐలమ్మ కుటుంబాన్ని ధాన్యం తమదేనని పంటను కోసుకు రమ్మని 100 మందిని దేశ్ ముఖ్ ఐలమ్మ భూమి మీదికి పంపగా ఆంధ్ర మహాసభ కార్యకర్తలు వరిని కోసి వరి కట్టలు కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారని ఆయన తెలియజేశారు.

భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఆరుట్ల రామచంద్రారెడ్డి చాకలి యాదగిరి సైతం ధాన్యపు బస్తాలను భుజాలపై మోశారని అన్నారు రజాకారుల ఉపసేనాధి పతి అయిన దేశ్ ముఖ్ రెండుసార్లు పరాజయం పాలయ్యాడని ఓటమిని తట్టుకోలేక ఐలమ్మ ఇంటిని తగలబెట్టి , ధాన్యాన్ని ఎత్తుకెళ్లారని, ఐలమ్మ కుమారులు ముగ్గురు పాలకుర్తి పట్వారి ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారని అన్నారు. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ ఐలమ్మ కుటుంబం ఎర్రజెండను వీడలేదని నేటి తరం కూడా ఇదే స్ఫూర్తితో పోరాట బాటలో నడవాలని పిలుపునిచ్చారు .ఈ దొరగాడు అని తనలో తాను ప్రశ్నించుకున్నది నీ దొరోడు ఏం చేస్తాడు రా అని మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేత భూని గుండాలను తరిమికొట్టింది కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరిన వీర వనిత అని కొనియాడారు. ఐలమ్మ భూ పోరాటంలో విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడి చేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు ఐలమ్మ భూ పోరాటంలో మొదలుకొని సాయుధ రైతాంగ పోరాటంలో ఎర్రజెండా చేతబట్టి వెట్టికి వ్యతిరేఖంగా పోరాడింది అని అన్నారు.నేటి సమాజంలో మహిళలు తమపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలకు వ్యతిరేఖంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ధైర్యంగా పోరాడాలని ఆయన పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీను,పట్టణ కమిటీ సభ్యులు సందకూరి లక్ష్మి, నందిపాటి రమేష్, ఎమ్మెస్ ప్రకాష్, బిక్కులాల్ , బాలకృష్ణ, సంధ్య, సలీం, రసూల్ బి తదితరులు పాల్గొన్నారు.






## వెట్టిచాకిరిని వ్యతిరేకించిన వీరనారి ఐలమ్మ

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, సెప్టెంబర్10(కెరటం ప్రతినిధి)**

వెట్టిచాకిరిని వ్యతిరేకించిన వీరనారి చాకలి ఐలమ్మ అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.ఆదివారం ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకుని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి రమణి ఆధ్వర్యంలో పట్టణంలోని వనమా కాలనీ ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట నిప్పురవ్వ,వెట్టిచాకిరిని వ్యతిరేకించిన వీరనారి,బెదిరింపులకు లొంగని ధైర్య శిఖరం ఐలమ్మ అని కొనియాడారు.భూమి నాది పంట నాది మధ్యలో దొర పెత్తనమేందని గర్జించిన ఆత్మగౌరవ నినాదం,తెలంగాణ భావితరాల పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ ఆదర్శాలతో దొరలను ఓడించి బహుజన రాజ్యాన్ని స్థాపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షురాలు కోలా మల్లికా,కేతిని కుమారి, పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,కాటబోయిన వసుంధర, ఎర్రంశెట్టి రాజేశ్వరి,భానుమతి తదితరులు పాల్గొన్నారు





## మినీ అంగన్వాడీ టీచర్స్ ఎటువంటి సమ్మె చేయడం లేదు

**శామ్, సెప్టెంబర్10(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమేమి ధర్నాలు సమ్మెలు చేయదలచడం లేదని తెలంగాణ మినీ అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వెంకటరమణ, జిల్లా కార్యదర్శి వి.దేవి గారు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3989 మంది మినీ అంగన్వాడీ టీచర్లకు మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో బిఆర్టియు అనుబంధం సమస్త అయినా తెలంగాణ రాష్ట్ర మినీ అంగన్వాడీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మి ఈ నిర్ణయం తీసుకున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకటరమణ, దేవి తెలిపారు. మినీ అంగన్వాడిలకు ఎలాంటి షరతులు విధించకుండా మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా గుర్తించడంతో పాటు ఈ మేరకు త్వరలోనే జీవోను సైతం విడుదల చేస్తామన్నారని తెలిపారు. కనుక తమ సంఘం నుండి ఎటువంటి ధర్నాలు గాని సమ్మెలు గాని నిర్వహించకుడదని సంఘం రాష్ట్ర బాధ్యులు నిర్ణయించినట్లు తెలిపారు. దీనిలో బానోతు జ్యోతి. సునీత. చంద్రకళ. దేవి. నిర్మల. జ్యోతి అందరూ పాల్గొన్నారు.